క్లుప్తంగా

చోరీపై విచారణ

కోట: కోట బజారువీధిలో ఉన్న ముత్యాలమ్మ జ్యువెలరీ దుకాణంలో శనివారం జరిగిన చోరీకి సంబంధించి ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్‌ఐ పుల్లారావు ఆదివారం తెలిపారు. వెండి వస్తువులు కొనాలి చూపించాలంటూ దుకాణానికి వచ్చిన మహిళలు వాటిని చూస్తుండగానే కొన్ని వస్తువులను అపహరించారు. ఆలస్యంగా గుర్తించిన యజమాని వెండి వస్తువులు మాయమయ్యాయంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై సీసీ కెమెరా ఫుటేజీ ద్వారా విచారణ జరిపి ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కండలేరులో 43.086 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం 43.086 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 910 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు50, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయిజ్‌కు 50, హైలెవల్ స్లూయిజ్‌కు 140 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

గుర్తింపుకార్డులు తప్పనిసరి



ఎన్నికల సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఆర్డీఓ

గూడూరు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా గుర్తింపు కార్డులను తీసుకెళ్లాలని ఆర్డీఓ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆయన సిబ్బందికి ఎన్నికల సామగ్రిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.

పైపుల చోరీపై ఫిర్యాదు

కోట: పొలాల్లో పైపులు చోరీకి గురయ్యాయని విద్యానగర్‌కు చెందిన రైతు చక్రవర్తి ఆదివారం ఎస్‌ఐ పుల్లారావుకు ఫిర్యాదు చేశారు. చెందోడు సమీపంలోని తన పొలంలో మోటార్లు బిగించేందుకు రూ.20వేల విలువైన పైపులు ఉంచగా శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. పైపుల చోరీపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ తెలిపారు.

ఘనంగా షిరిడీ సాయి మందిరం వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

కోట: విద్యానగర్ షిరిడీ సాయిబాబా మందిరం 42వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. భక్తులు సామూహిక సాయిలీలామృత పారాయణం చేశారు. వార్షికోత్సవంలో పాల్గొనేందుకు దూరప్రాంతాల నుంచి భక్తులు విచ్చేశారు. పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. సాయికల్చరల్ మిషన్ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బకాయిల చెల్లింపులపై హర్షం



రాజా

తిరుపతి తుడా: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులకు దీర్ఘకాలిక బకాయిలను ఈ నెల 31 నాటికి చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా కో చైర్మన్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీజీఎల్ఐ, జీపీఎఫ్ ఇతర క్లెయిమ్‌ల కోసం రూ.3700 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ నిర్ణయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారని మరోసారి రుజువైందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలీకృతం కావడంతో ఉద్యోగ వర్గాల్లో ఆనందం నెలకొందని వెల్లడించారు. కోవిడ్ సంక్షోభంతోపాటు ఆర్థిక లోటు కారణంగా ఉద్యోగులకు సకాలంలో క్లెయిమ్స్ మంజూరు చేయలేకపోవడాన్ని సానుకూల దృక్పథంతో ఎదురు చూశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నమ్మకాన్ని నిలబెట్టేలా 31వ తేదీలోపు బకాయిలు చెల్లించేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉద్యోగులంతా ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ దేశానికే రోల్ మోడల్

యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ)13వ ఆవిర్భావ దినోత్సవం జిల్లాలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో వేడుకలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

- తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి
- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



వెంకటగిరి: మాట్లాడుతున్న నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి



సూళ్లూరుపేట: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

వెంకటగిరి: గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం.. అంబేడ్కర్ సామాజికన్యాయంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని తిరుపతి జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి బంగ్లాలో ఆదివారం వైఎస్సార్‌సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలతో కలిసి నేదురుమల్లి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సామాజిక, రాజకీయ సాధికారతకు దేశానికే చుక్కానిగా వైఎస్సార్‌సీపీ ప్రస్థానం సాగుతోందని తెలియజేశారు. సీనియర్‌నేత కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, నెల్లూరుజిల్లా గ్రంథాలయసంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద, జెడ్పీటీసీ రాజేశ్వరి, పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎస్ బాలయ్య, ధనియాలరాధమ్మ, చెలికం శంకరరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, న్యాయవాది ఎల్ కోటేశ్వర రావు, సొసైటీ అధ్యక్షుడు పి.దశరథరామిరెడ్డి, కె శ్రీనివాసులురెడ్డి, నాగేశ్వర రావు, కడపబ్రహ్మయ్య, జేఎసీ కన్వీనర్‌లు పి.ప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, దేవికాచౌదరి, జలగం కామాక్షి, మున్సిపల్ విప్ పూజారిలక్ష్మి, ఎం.వెంకటేశ్వర్లు, సీహెచ్ మురళి, నాగభూషణం, వెంకటరత్నంరాజు పాల్గొన్నారు.

పేదల కోసమే వైఎస్సార్‌సీపీ

సూళ్లూరుపేట రూరల్: పేదల కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ పార్టీని ఏర్పాటు చేశారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. సూళ్లూరుపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల గుండె చప్పుడు నుంచి ఆవిర్భవించిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని ఆయన తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ చిన్న సత్యనారాయణ, వైస్ చైర్‌పర్సన్ పోలూరు పద్మ, కౌన్సిలర్లు మీజూరు రామకృష్ణ, మహేష్, మునుస్వామి, విజయలక్ష్మి, సౌజన్య, మునిప్రసాద్, కోఆప్షన్ సభ్యులు సునీల్, బాబురావు, నేతలు తుపాకుల ప్రసాద్, గోగులు తిరుపాల్, అయితా శ్రీధర్ పాల్గొన్నారు.

జనరంజక పాలన జగనన్నతోనే..

గూడూరు: జనరంజక పాలన జగనన్నతోనే సాధ్యమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు. పట్టణంలో ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు, సర్వేపల్లి నియోజకవర్గ అబ్జర్వర్ కోడూరు కల్పలత, బీ విజయ్‌కుమార్, మీరారెడ్డి, గిరిబాబు, సుకన్య, కోదండరామయ్య, శ్రీధర్‌రెడ్డి, మురళి, నరసయ్య, హాషిం, సాయి, బిక్కుసాహెబ్, అజీజ్, సందాని పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండగా వైఎస్సార్‌సీపీ

నాయుడుపేటటౌన్: అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ అని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. పట్టణంలో పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే సంజీవయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, మండల కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, నేతలు రాజారెడ్డి, కిషోర్ మాదవ్, మల్లికార్జున రెడ్డి, మాదవ రెడ్డి, చెంచయ్య, ఎంపీపీ ధనలక్ష్మి, రత్నశ్రీ, జయరామయ్య, రవి, కుమార్, సిద్దయ్య, హరినాథ్‌రెడ్డి, రాహుల్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: కలువాయిలోని పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. మండల అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షుడు పంగా పెంచల నరసారెడ్డి, సర్పంచ్ పెంచలమ్మ, పార్టీ కన్వీనర్ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు.



తూర్పుకనుమూరులో..

చిల్లకూరులో..

చిల్లకూరు: తూర్పుకనుపూరులో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య, వైస్ ఎంపీపీ చెంగయ్య, ఎంపీటీసీ జానకిరామ్, నేతలు ఒబ్బాయి శివ కుమార్, సాయి ప్రకాష్, వల్లిపేడు సర్పంచ్ వెంకటరమణయ్య, గోపాల్ పాల్గొన్నారు.



గూడూరులో..



నాయుడుపేటలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి



కలువాయిలో..

పక్కాగా ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లు



విలేకర్లతో మాట్లాడుతున్న ఈఓ నవీన్‌కుమార్

చిల్లకూరు: తూర్పుకనుపూరు ముత్యాలమ్మ ఆలయంలో జరిగే జాతరకు పక్కా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ నవీన్‌కుమార్ తెలిపారు. మండలంలోని తూర్పుకనుపూరులో వెలసియున్న ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తూర్పుకనుపూరులోని ముత్యాలమ్మ ఆలయంలో ప్రతి ఏడాది ఉగాదికి ముందు వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు జాతరను నిర్వహిస్తారన్నారు. గత రెండేళ్ల కోవిడ్ కారణంగా జాతర భక్తులతో నిర్వహించలేకపోయామని ఈ ఏడాది పూర్తి స్థాయిలో నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. అలాగే ఈ ఏడాది పూర్తిగా అధికారుల ఆధ్వర్యంలోనే జాతర నిర్వహణ చేపడుతున్నామని ఇందుకు గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ ఆదేశాలతో ఏర్పాట్లు పక్కాగా చేస్తున్నామని తెలిపారు. జాతర మూడు రోజులు పాటు జరుగుతుందని ఆరు లక్షల మంది భక్తులు రావొచ్చని అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ అర్చకులు శివప్రసాద్ స్వామి, రమణయ్య పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు

దొరవారిసత్రం: దొరవారిసత్రంలోని బీసీ గురుకుల కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపల్ తిరుపతయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటర్ విద్యార్థులకు స్టడీ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇంటర్ పరీక్షలు 15 నుంచి మొదలు కానున్న నేపథ్యంలో ప్రథమ, ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు స్టడీ తరగతులు నిర్వహించడంతో పాటు డైలీ టెస్టులు నిర్వహిస్తున్నారు. బీసీ గురుకుల పాఠశాలను పరీక్ష కేంద్రంగా ఏర్పాటు చేయడంతో డీవీ సత్రంలోని కేజీబీవీ, మావిళ్లపాడు గ్రామంలోని ఆదర్శపాఠశాల విద్యార్థులు కూడా ఇక్కడే పరీక్షలకు హాజరుకానున్నారు.

కనుపూరు జాతరకు 35 ప్రత్యేక బస్సులు

కోట: కనుపూరు ముత్యాలమ్మ జాతరకు వాకాడు ఆర్టీసీ డిపో నుంచి 35 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ మధుశేఖరరెడ్డి తెలిపారు. ఆదివారం కోట ఆర్టీసీ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి కనుపూరు ముత్యాలమ్మ జాతర జరగనున్న క్రమంలో మూడు రోజులపాటు నాయుడుపేట నుంచి కోట మీదుగా కనుమూరుకు ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. కోట ఆర్టీసీ ప్రాంగణంలో భక్తుల కోసం మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సూపర్‌వైజర్ క్రిష్ణమ్మ పాల్గొన్నారు.

తమిళనాడు రేషన్ బియ్యం పట్టివేత

తడ: తమిళనాడు నుంచి ఆంధ్రాకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సీఎస్ డీటీ సంధ్య ఆదివారం పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు జాతీయ రహదారిపై కాపు కాచిన డీటీ మాంబట్టు గ్రామం వైపు వెళ్లే మార్గం వద్దకు వచ్చిన దోస్త్ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 59 బస్తాల తమిళ రేషన్ బియ్యం ఉన్నట్టు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. 3,009 కిలోలు ఉన్న ఈ బియ్యం విలువ రూ.51 వేలు ఉంటుందని అధికారులు నిర్ధారించారు. బియ్యం, దోస్త్ వాహనంతోపాటు స్మగ్లింగ్ చేస్తున్న మీంజూరు గ్రామానికి చెందిన రాజశేఖర్, వాటంబేడు గ్రామానికి చెందిన శంకర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని తడ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు



పోలీసులకు సూచనలు ఇస్తున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

నాయుడుపేటటౌన్: ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగే పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏఎస్పీ విమలకుమారి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, సీఐ సీహెచ్ ప్రభాకర్‌రావు, ఎస్‌ఐ కృషయ్య పాల్గొన్నారు.

పటిష్ట బందోబస్తు..

గూడూరు: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు ఆదివారం డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నిలకు సంబంధించి కేటాయించిన పోలీసులకు ఎన్నికల సమయంలో విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సూచనలు చేశారు. పట్టణ, రూరల్ సీఐలు హజరత్‌బాబు, దశరథరామారావు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఏఎస్పీ

ఓజిలి: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి ఆదివారం రాత్రి తనిఖీ చేశారు. ఓజిలిలోని తహసిల్దార్, విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటుచేయాలని ఎస్‌ఐను ఆదేశించారు. ఆయన వెంట నాయుడుపేట రూరల్ సీఐ సోమయ్య, ఎస్‌ఐ ఆదిలక్ష్మి ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు, పోలీసులు



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్డీఓ చంద్రముని, అడిషనల్ ఎస్పీ విమలకుమారి

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో సోమవారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రముని తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్నికల నిర్వహణకు కావాల్సిన సిబ్బంది, వస్తు సామగ్రిని అందజేసే ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ఆర్డీఓ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 9 మండలాలను 5 రూట్లుగా విభజించి ఎన్నికల సిబ్బందిని వస్తు సామగ్రిని పంపించామని తెలిపారు. పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి 16 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశామని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 9 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

బందోబస్తు ఏర్పాటు చేశాం..

ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తిరుపతి క్రైం అడిషనల్ ఎస్పీ డీహెచ్ విమలాకుమారి తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని పేర్కొన్నారు. ఓటుహక్కు ఉన్న వారు గుర్తింపుకార్డును చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. సీఐలు వెంకటేశ్వర్లురెడ్డి, సోమయ్య, ఎస్‌ఐలు జేపీ శ్రీనివాసులురెడ్డి, రవిబాబు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

పెళ్లకూరు: ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెళ్లకూరులోని పోలింగ్ కేంద్రాల వద్ద ఆదివారం సర్వం సిద్ధం చేసినట్లు పోలింగ్ అధికారులు మురళికృష్ణ, నాగేంద్ర తెలిపారు. ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఎస్‌ఐ కృష్ణారెడ్డి సిబ్బందితో కలిసి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. గ్రామంలో 144సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

పగడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలు..

నాయుడుపేట: నాయుడుపేట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను తహసీల్దార్ రాజేంద్ర పరిశీలించారు. పట్టభద్రులకు ఐదు పోలింగ్ బూత్‌లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్‌కు ఒక్క పోలింగ్ బూత్‌ను సిద్ధం చేశారని పేర్కొన్నారు.

సర్వం సిద్ధం

దొరవారిసత్రం: దొరవారిసత్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ గోపినాథ్‌రెడ్డి తెలిపారు. పట్టభద్రుల పీఓగా వేణయ్య, టీచర్స్ పీఓగా రమేష్ విధుల నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. పట్టభద్రుల ఓట్లు 832, టీచర్స్ ఓట్లు 25 ఉన్నాయని తెలిపారు. ఎస్‌ఐ తిరుమలరావు పాల్గొన్నారు.

సైదాపురం: ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల ఎన్నికల ప్రత్యేకాధికారులు విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద 144వ సెక్షన్‌ను అమల్లో ఉంటుందని సీసీఎస్ డీఎస్పీ శివాజీరాజు తెలిపారు. రాపూరు సీఐ కోటేశ్వరరావు, ఎస్‌ఐ నాగబాబు ఉన్నారు.

రాపూరు: రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తహసీల్దార్ సుభాషిణి తెలిపారు. ఆమె ఆదివారం పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికల సిబ్బందికి సూచనలు చేశారు.

పోలింగ్‌కు సిద్ధం..

కోట: ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కోట బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ పద్మావతి తెలిపారు. ఓటర్లకు హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

వెంకటగిరి: తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన ఘటమైన పోలింగ్ సోమవారం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 22 మంది, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 8 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. వెంకటగిరి పట్టణ, రూరల్ పరిధిలో పట్టభద్రుల స్థానానికి సంబంధించి 3,220 మంది ఓటర్లు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 275 మంది ఓటర్లు ఉన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 4 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఒక పోలింగ్ కేంద్రంతో కలిపి 5 పోలింగ్‌స్టేషన్‌లను స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు స్లిప్‌తోపాటు గుర్తింపు కార్డు చూపించి ఓటు వేయవచ్చునని తహసీల్దార్ పద్మావతి తెలిపారు. ఎన్నికలకు సంబంధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.



పెళ్లకూరులో



దొరవారిసత్రంలో..



పోలీసు సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఎస్పీ



రాపూరులో..



వెంకటగిరి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో..

వృద్ధాశ్రమానికి చేయూత



అశ్రమ నిర్వాహకులకు నగదును అందజేస్తున్న దాతలు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని మేరి వృద్ధాశ్రమానికి పలువురు దాతలు చేయూత అందిస్తున్నారు. ఆదివారం పట్టణానికి చెందిన కొంత మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఆశ్రమంలో జరుగుతున్న నిర్మాణ పనుల కోసం రూ.10 వేల నగదును విరాళంగా అందించారు. ఆశ్రమ నిర్వాహకులు సునిత, బెన్నీలను వారు అభినందించారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన మౌళి, మహేంద్ర, మాధవి, మానస, రాజేశ్వరి, ఉజ్వల పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు



గాయపడిన బాలాజి

దొరవారిసత్రం: బైక్‌ను వెనుక నుంచి లారీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. ఈఘటన ఆదివారం దొరవారి సత్రం వద్ద చోటుచేసుకుంది. అక్రపాక గ్రామానికి చెందిన బాలాజి బైక్‌లో నాయుడుపేటకు ఆదివారం రాత్రి వెళుతుండగా దొరవారిసత్రం వద్ద వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొంది. ఈఘటనలో గాయపడిన బాలాజీని నాయుడుపేట ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.